జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 326 విశాఖపట్నం | సోమవారం 24 జులై 2023 | 8 పేజీలు | వెల : 5.00

## మణిపూర్‌లో స్వాతంత్ర్య సమరయోధుడి భార్య సజీవ దహనం



ఇంఫాల్ : సంఘ్ పరివార్ మతోన్మాద విద్వేష భావజాలం తలకెక్కిన మానవ మృగాల మారణకాండలో స్వాతంత్ర్య సమరయోధుడి సతీమణి సజీవ దహనమైన హృదయవిదారక ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. మణిపూర్ కాక్చింగ్ జిల్లా సెరౌ గ్రామంలో నివాసముంటున్న స్వాతంత్ర్య సమరయోధుడు ఎస్ చురచంద్ సింగ్ భార్య ఇబెటోంబి (80)నిదుండగులు సజీవ దహనం చేశారు. ఈ ఘటన మే 28 తెల్లవారుజామున జరిగింది. అదే రోజు గ్రామంలో భారీ హింసాత్మక ఘటనలతోపాటు కాల్పులు కూడా జరిగాయి. 80 ఏళ్ల ఇబెటోంబి ఇంట్లో ఉండగా.. సాయుధ దుండగులు ఆ ఇంటి బయట గడియ పెట్టి, నిప్పుపెట్టారు. ఆమెను రక్షించేందుకు కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొనేసరికే

# చెరువు కాదు.. రోడ్డే..

## బురద నీరే వాళ్లకు తాగునీరు



అల్లూరి జిల్లా: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటుతున్నా ఇంకా కొన్ని ప్రాంతాల్లో పరిస్థితులు దారుణంగా ఉంటున్నాయి. గిరిజనులకు కనీస సౌకర్యాలు కూడా అందడం లేదు. వాళ్లను పట్టించుకునే నాథుడే కనిపించడం లేదు. తాజాగా ఏపీలోని అల్లూరి జిల్లాలో అలాంటి దృశ్యాలే కనిపిస్తున్నాయి. ముంచింగ్ పుట్టు మండలం కొడగడు గ్రామంలో గిరిజనులు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. తాగడానికి నీరు కూడా దొరక్క అల్లాడుతున్నారు. దీంతో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పొంగి ప్రవహిస్తున్న బురద నీరే వాళ్లకు జీవనాధారంగా మారింది. బురద నీటినే తాగునీరుగా వాడుకోవడం కనిపిస్తోంది. ఈ దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అల్లూరి జిల్లా ముంచింగ్ పుట్టు మండలం కొడగడు గ్రామంలో గిరిజనులు తాగునీటి కోసం బురదనీటిని వాడుకుంటున్నారు. మైళ్ల దూరం నడిచి బిందెలతో బురదనీటిని పట్టుకెళ్తున్నారు. అయితే గిరిజనులు బురదనీరు వాడుకోవడంతో వ్యాధుల బారిన పడుతున్నారు. అధికారులకు తమ సమస్యలు చెప్పినా పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమకు తాగునీటి సౌకర్యం కల్పించాలని కొడగడు గ్రామస్తులు చేతులెత్తి మొక్కుతున్నారు. (మిగతా 7లో..)

## వాలంటీర్ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ కుట్ర



పల్నాడు జిల్లా: సత్తెనపల్లిలో వైసీపీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. "చంద్రబాబు, పవన్ కలసి ప్రయాణం చేస్తున్నారు. చంద్రబాబు, పవన్‌లకు స్వరాష్ట్రంలో సొంత ఇల్లు లేదు. వాలంటీర్ వ్యవస్థపై బురదజల్లుతున్నారు. వాలంటీర్ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తున్నారు. కేంద్రీయ విద్యాలయం పాఠశాలకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశాం. ఎన్నికల తర్వాత చంద్రబాబు, పవన్ హైదరాబాద్ వెళ్లిపోతారు. కన్నా లక్ష్మీనారాయణ బిచ్చగాడిగా తయారయ్యారు. సత్తెనపల్లిలో గంజాయి అమ్మకాలు లేవు, సహించాను. సత్తెనపల్లి డీఎస్పీ ఆదినారాయణ నిజాయితీ గల అధికారి. నా మీద బురదజల్లె ప్రయత్నం చేస్తున్న కన్నా లక్ష్మీనారాయణ. ప్రభుత్వ డబ్బుతో చంద్రబాబు ప్రధాని మోదీని విమర్శించినప్పుడు కన్నా లక్ష్మీనారాయణ ఏం చేశారు." అని అంబటి ప్రశ్నించారు..

## మైనర్ బాలికపై అత్యాచారం.. అవమానంతో ఆత్మహత్య



పామర్రు: ఏపీలోని కృష్ణా జిల్లా పామర్రులో మైనర్ బాలిక మృతి కేసును పోలీసులు ఛేదించారు.. పామర్రు మండలంలో బాలిక మిస్సింగ్ కేసు ఉదంతం, విషాదంతో ముగిసింది. నాలుగు రోజులుగా బాలిక ఆచూకీ కోసం గాలింపు చేపట్టిన పోలీసులు, మొవ్వ మండలం మంత్రిపాలెం కాలువలో బాలిక మృతదేహాన్ని గుర్తించారు. మంత్రిపాలెం కాలువ వద్దకు చేరుకున్న గుడివాడ డిఎస్పి శ్రీకాంత్ బాలిక మృతదేహాన్ని పరిశీలించి కేసు వివరాలు మీడియాకు వెల్లడించారు. బాలిక తల్లి వాణి ఫిర్యాదు చేసిన వెంటనే 12 బృందాలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు చేపట్టగా అనుమానితుడు లోకేష్ ను అదుపులోకి తీసుకొని విచారించామని తెలిపారు. లోకేష్, అతని బంధువైన నరేంద్ర బాలికను ఉయ్యూరు లోని ఓ లాజిక్ తీసుకువెళ్లి బలవంతంగా అత్యాచారం చేసినట్లు డీఎస్పీ శ్రీకాంత్ వెల్లడించారు. అత్యాచార అవమానాన్ని తట్టుకోలేక బాలిక ఆత్మహత్య చేసుకుందని ఆయన అన్నారు. నిందితుల ఇరువురుపై లోకేష్, నరేంద్ర లపై ఫోక్సో, ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు డిఎస్పి శ్రీకాంత్ చెప్పారు. బాలిక క్షేమంగా తిరిగి వస్తుందని గంపెడాసతో ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు, కుమార్తె మరణ వార్తవిని శోకసముద్రంలో మునిగిపోయారు. (మిగతా 7లో..)

# అవసరమైతే వైసిపికి రాజీనామా చేస్తా..!

## పిల్లి సుభాష్ సంచలన వ్యాఖ్యలు




కోనసీమ జిల్లా: రామచంద్రాపురం వైసీపీలో వర్గ విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్, ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. వీరిద్దరి పంచాయతీ తాడేపల్లి ప్యాలెస్ వరకు చేరుకుంది. సయోధ్యకు ముఖ్యమంత్రి జగన్ యత్నించినప్పటికీ ఫలితం మాత్రం శూన్యమే అయింది. స్వయంగా ముఖ్యమంత్రి జగన్ జోక్యం చేసుకున్నప్పటికీ పరిస్థితి ఏ మాత్రం సద్దుమణగలేదు.. వివాదం మరింత ముదిరిపోయింది. ముఖ్యంగా ఇక్కడ మంత్రి వేణు, ఎంపీ బోసు నువ్వా? నేనా? అన్నట్టు ఇరు వర్గాలు తలపడుతున్నాయి. తనకు వ్యతిరేకంగా మంత్రి వేణు వర్గం పనిచేస్తున్నా అధిష్టానం చూసి చూడనట్లు వ్యవహరిస్తోందని ఎంపీ బోసు అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి వేణుకు టికెట్ ఇస్తే వైసీపీకి రాజీనామా చేస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే తాను లేదంటే తన కొడుకు రామచంద్రపురం నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తామని అన్నారు. వేణుతో విబేధాల జగన్ తనను పిలిచి మాట్లాడారని, మంత్రి వేణుతో కూర్చుని చర్చిస్తానని జగన్ తనతో చెప్పారన్నారు. అయితే వేణుతో భేటీకి తాను రానని జగన్ కు చెప్పానని పిల్లి సుభాష్ చెప్పారు. ఈ విషయంలో ఇబ్బంది పెట్టొద్దని జగన్‌కు చెప్పానని అన్నారు. వేణు చెప్పు కింద బతికే వాళ్ళు నియోజకవర్గం లో ఎవరూ లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అవసరమైతే వైసీపీకి గుడ్‌బై..

ఇరువురి మధ్య ఏమాత్రం పొసగని పరిస్థితుల్లో వచ్చే నెలలో ఏ క్షణమైనా వైసీపీకి రాజీనామా చేసేందుకు పిల్లి సుభాస్ సన్నాహాలు చేసుకుంటున్నట్లు సమాచారం. ప్రస్తుతం బోసు తనయుడు పిల్లి సూర్యప్రకాష్ మంత్రి వేణుకు వ్యతిరేకంగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ తనను ఆశీర్వదించాలని కోరుతున్నారు. వచ్చే ఎన్నికల్లో అధిష్టానం మంత్రి వేణుకే టిక్కెట్ ఖరారు చేస్తే.. ఇండిపెండెంట్‌గానైనా లేదా టీడీపీ తరఫున బరిలోదిగి వేణును ఓడించాలని నిర్ణయించారు. స్పష్టంగా చెప్పాలంటే ఇక్కడ మంత్రి వర్సెస్ బోసుగా మారింది. ఈ నేపథ్యంలో తాజాగా మంత్రి వేణు వర్గం వైసీపీ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసింది.

## 30 మంది ప్రయాణిస్తున్న స్కూల్ బస్సు బోల్తా..

నెల్లూరు : జిల్లాలో ఓ ప్రైవేట్ స్కూల్ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. సంగం మండలం అరవపాలెం వద్ద రేబాల కాలువలో ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు బోల్తా పడింది. కాలువలో నీరు తక్కువగా ఉండటంతో బస్సులో ఉన్న సుమారు 30 మంది సిబ్బందికి పెనుప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని బుచ్చి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. నెల్లూరు నుంచి ఆత్మకూరు వైపు వెళుతూ టోల్ ప్లాజా రుసుము చెల్లించకుండా ఉ ఒడేందుకు అరవపాలేం సదరన్ ఛానల్ కాలువ అంచునే రావడంతో ప్రమాదం జరిగింది.

# బీరేన్‌సింగ్ రాజీనామా చేయాలి

## దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు



న్యూఢిల్లీ : మణిపూర్‌లో ఘోర హింసాకాండను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమైన సిఎం ఎన్.బీరేన్‌సింగ్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగు తున్నాయి. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఐద్వా ఆధ్వర్యాన మహిళలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మణిపూర్‌లో మహిళలపై జరుగుతును హింసపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జార?ండ్ రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం, వివిధ ప్రజాసంఘాలు పెద్దఎత్తున ఆందోళనలు చేశాయి. బీరేన్‌సింగ్ దిష్టిబమ్మలను తగలబెట్టాయి. మహారాష్ట్రలోని మరోల్ తదితర ప్రాంతాల్లో సిపిఎం, ఐద్వా, డివైఎఫ్ఐ ఆధ్వర్యాన ఆందోళన నిర్వహించారు. (మిగతా 7లో..)

## మంత్రాలయ క్షేత్రంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేసిన అమిత్ షా..



కర్నూలు: పవిత్ర మంత్రాలయ క్షేత్రంలో జైశ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న, 108 అడుగుల శ్రీరాముని విగ్రహం కేంద్ర మంత్రి అమిత్ మిశ్రా వర్చువల్ ద్వారా ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్ మాట్లాడుతూ, పవిత్ర తుంగభద్రా నది తీరాన 108 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయాలనుకోవడం ఎంతో అభినందించదగ్గ విషయం అన్నారు. శ్రీరాముని గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందినీ పేర్కొన్నారు. చిన్న పెద్ద అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరికి ఆదర్శ పురుషుడు శ్రీరామచంద్రుడన్నారు. రాజ్యపాలనలో ప్రజలను కన్నబిడ్డల చూసుకుంటూ ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి శ్రీరామచంద్రుడుగా పేర్కొన్నారు. అటువంటి మర్యాద పురుషోత్తమని విగ్రహాన్ని పవిత్ర మంత్రాలయ క్షేత్రంలో ఏర్పాటు చేయడం మన ప్రాంతవాసుల అదృష్టమన్నారు. ఈ విగ్రహం ఏర్పాటుకు ముందుకు వచ్చిన జైశ్రీరామ్ ఫౌండేషన్ వారు అత్యంత అభినందనీయులుగా తెలిపారు.



## తెదేపాతోనే మహిళా సాధికారత



నరసాపురం, జూలై 23 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాశక్తి కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 4 వ వార్డులో రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి పార్టీ నాయకులతో కలిసి మహాశక్తి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వార్డులో ఇంటింటికి తిరిగి తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో మహిళల కొరకు ప్రకటించిన మహాశక్తి పథకం ద్వారా మహిళలకు చేకూరనున్న లబ్ధిని ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, మహిళా సాధికారత సాధించాలన్నా తెదేపాతోనే సాధ్యమని రానున్న ఎన్నికలలో మహిళలందరూ తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, భూపతి బాబ్జి, బర్రె మురళి, ఎండి మౌలాలి, తాడివాడ రమేష్ బాబు, నాట్ర నరేష్ , మోకా కొండ, తిరుమాని వెంకన్న, మహిళా నేతలు బస్వాని నాగమణి, అనీషా బీబీ, బర్రె రామలక్ష్మి, బోరా చిన్నాయమ్మ,, తాడి భువన తదితరులు పాల్గొన్నారు.

## లారీ బోల్తా.. రెండు ఆవులు మృతి..



గోకవరం జూలై 24.ప్రజా పాలన: లారీ ఢీకొని ఆవులు మృతి చెందాయి. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాజమహేంద్రవరం నుండి కొబ్బరికాయలు లోడ్ చత్తీస్గఢ్ వెళుతున్న లారీ ఆదివారం ఉదయం గోకవరం శివారు వీరలంక పల్లి రహదారి మీద నడుస్తున్న ఆవులు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆవులు రెండు మృతి చెందాయి. అవును ఢీకొన్న లారీ బోల్తా పడిపోయింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. మృతి చెందిన ఆవులు వెదురుపాకు చెందిన సేంద్రియ రైతు కొర్రిపల్లి అప్పలస్వామిగా తెలియ వచ్చింది. మృతిచెందిన ఆవులు విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని రైతు అప్పలస్వామి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదంలో గాయపడిన లారీ డ్రైవర్ను చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిక తరలించారు. సంబంధిత కేసును గోకవరం పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ట్రాన్స్ఫర్స్ మరియు ప్రమోషన్స్ చేపట్టాలి





గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి: యూనిఫైడ్ సర్వీసు వలన చాలమంది టీచర్లకు కలిగే ఇంబందులను గౌరవనీయులైన కృష్ణా గుంటూరు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డికి గతంలో మాదిరిగా అదే మున్సిపాలిటీ మరియు కార్పొరేషన్ U.L.Bలో ట్రాన్స్ఫర్స్ మరియు ప్రమోషన్స్ చేపట్టవలసిందిగా కోరటం జరిగింది .అలాగే SGT టీచర్ల,School Asst ,MEO-2,సమస్యల గురించి చర్చించాము. DPRTU రాష్ట్రఅధ్యక్షులు D.శ్రీను అన్న గారు చేతులమీదగా రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగింది. జువ్వా జ్ఞానేశ్వర్ రావు అధ్యక్షులు , బందనాదం కుమార్ రాజు కార్యదర్శి డెమోక్రటిక్ PRTU గుంటూరు జిల్లావారు పాల్గొన్నారు.

## తాళ్ళపల్లిగుడా అఖిల భారత యాదవ మహాసభ గ్రామ కమిటి ఎన్నిక



ఇబ్రహింపట్నం జూలై తేది 23 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండల పరిధిలోని మండల అద్యక్ష కార్యదర్శులు గజ్జి ఐలయ్య యాదవ్ వట్టి యాదయ్యా యాదవ్ మరియు యూత్ అద్యక్ష కార్యదర్శులు రాజేష్ యాదవ్, మధు యాదవ్ గార్ల అధ్వర్యంలో తాళ్ళపల్లిగుడా గ్రామ యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. మండల అద్యక్షుడు ఐలయ్య మాట్లాడుతూ గ్రామ స్తాయి నుండి యాదవులు రాజకీయంగా ఎదగాలని ఆర్ధికంగా ముందుండాలని కోరారు.అధ్యక్షులుగా పాక జంగయ్య యాదవ్,పోలమోని శ్రీశైలం,యూత్ అధ్యక్షులుగా కస శ్రీశైలం,పాక కృష్ణ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెనిగే వెంకటేష్ యాదవ్,పోచమోని కృష్ణ యాదవ్,వట్టి జంగయ్య, బోయినీ నర్సింహ,బూరుగు ఐలయ్య,కసరమోని శ్రీశైలం యాదవ్, కసరమోని మహేందర్ యాదవ్,సురేష్,శ్రీశైలం, బైకాని మహేందర్,ఆవుల శ్రీను,పెద్ద మల్లేష్,ఆవుల ప్రశాంత్,సురిగాల్ల మల్లేష్ మరియు సంఘం సభ్యులంతా పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలి

**జిల్లా యువజన విభాగ అధ్యక్షులు చింత నిప్పు కృష్ణ చైతన్య**



బోనకల్, జూలై 23 ప్రజా పాలన ప్రతినిధి: జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆదేశాల మేరకు మండల యువజన విభాగ అధ్యక్షులు షేక్ నజీర్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల యువజన అధ్యక్ష కార్యదర్శులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను యువజన విభాగం నాయకులు నియోజకవర్గంలోని ప్రతి గడ పకు తీసుకెళ్లి ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు తిప్పి కొట్టాలని జిల్లా యువజన విభాగ అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య అన్నారు. గురువారం జరిగిన మండల బీఆర్ఎస్ యువజన విభాగం ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా జిల్లా అభివృద్ధిలో మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. మధిర నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకెళ్తుందని, నేటి యువత బీఆర్ఎస్ వైపు చూస్తున్నదన్నారు. ఎన్నికల సమయం వస్తున్న తరుణంలో మాయమాటలతో ప్రతిపక్షాలు బయల్దేరాయని, కల్ల బొల్లి మాటలతో మోసం చేయాలని చూస్తున్నారని, మాయ మాటలు నమ్మి మోస పోవద్దని సూచించారు. యువజన విభాగం మధిర నియోజకవర్గ అధ్యక్షులు కూన నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో ఎన్నికల సమయం దగ్గర పదేకొద్ది ప్రజల్లో లేనివాళ్లు..ఎన్నికలంటే వచ్చేవాళ్లు ఇప్పుడు వస్తున్నారని,రాజకీయం అందరూ చేస్కోవచ్చు కానీ గత పదేండ్లుగా కన్పించని వాళ్లు..ప్రజలకు దూరంగా ఉన్నవాళ్లు ఇప్పుడు వచ్చి అసత్య ప్రచారాలకు దిగుతున్నారని,ఈ ప్రచారం సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా జరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రచారాన్ని తిప్పుకొట్టా లన్నారు. సోషల్ మీడియా వారీయర్స్ అందరూ నిత్యం బీఆర్ఎస్ పార్టీ,సీఎం కేసీఆర్ ,మంత్రి కేటీఆర్ అధికారక సోషల్ మీడియా ఖాతాలతో పాటు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు యొక్క సోషల్ మీడియా ఖాతాలను అనుసరించాలని, నిత్యం ప్రజల్లోకి వాటిని తీసుకెళ్లాలని,పదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం, లింగాల కమల్ రాజు జేసిన అభివృద్ధి పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పికోట్టాలని సూచించారు. అనంతరం మండల యువజన విభాగ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల యువజన విభాగ కార్యదర్శిగా గుడిదే శ్రీరాం గౌడ్, ప్రచార కార్యదర్శిగా రామడుగు నరేష్, సంయుక్త కార్యదర్శిగా షేక్ యూసఫ్, ఉపాధ్యక్షులుగా నిమ్మ తోట రవి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింతనింపు కృష్ణ చైతన్య, మధిర నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు కూన నరేందర్ రెడ్డి, బోనకల్ మండల అధ్యక్షులు షేక్ నజీర్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు మూడవత్ సైదా పాల్గొన్నారు.

## కల్వర్టు పగిలిపోయి పొంచి ఉన్న ప్రమాదం





బోనకల్, జూలై 23 ప్రజా పాలన ప్రతినిధి: కల్వర్టు పగిలిపోయి ప్రమాదం పొంచి ఉన్నది. స్థానికులకు ఇబ్బందిగా మారింది. నిత్యం వందలాదిమంది ప్రయాణించే రోడ్డు పక్కన కల్వర్టు పగిలి ప్రమాదం పొంచి ఉన్న అధికారులు కనీసం కన్నెత్తి చూడటం లేదని స్థానికులు అంటున్నారు. వర్షాకాల సమయం కావున మురికి నీటి వాసనతో దోమల బెడదతో స్థానికులు రోగాలకు గురవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని గిరిజన కాలనీవాసులు మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలోని ఎస్టి కాలనీ లో శబరి వైన్స్ కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన కల్వర్టు పగిలి ఉన్నది. రాత్రిపూట ఆంధ్రా నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తు అధిక బరువులతో కూడిన లారీ తో సుమారు 60 టన్నుల ఓవర్ లోడ్ లారీని ఈ కల్వర్టు పైకి ఎక్కియడంతో పగిలిపోయి లారీ కింద పడి పోయింది. రాత్రిపూట లారీ కింద పడిపోయే సమయంలో పక్కన ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. తెల్లవారే సరికి స్థానికులు లేచి చూడడంతో కల్వర్టు పగిలిపోయి లారీ కింద పడిపోయి ఉన్నది. కల్వర్టు పగిలిపోవడంతో స్థానికులు వారిని అడగగా మేము చేపిస్తాము అని స్థానిక గిరిజన కాలనీ వాసులకు చెప్పారు. కానీ నాలుగు ఐదు నెలలు అవుతున్న ఇంతవరకు పట్టించుకోకపోవడంతో వర్షాకాలపు మురికి నీటి వాసనతో ఎస్టీ కాలనీ వాసులు రోగాలకు గురవుతున్నారు. అధికారులు ఇంతవరకు చూడకపోవడంతో స్థానిక ఎస్టీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు ఆటలు ఆడుకుంటూ ఆదమరిచి పగిలిపోయి ఉన్న కల్వర్టులో పడిపోయారంటే చెప్పుకోలేని ప్రమాదం జరగవచ్చునని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. రాత్రిపూట కరెంటు లేని సమయంలో అటు నుండి వస్తున్న వాహనదారులు ఆదమరిచి ప్రయాణించారో ప్రమాదం భారిన పడ్డట్లే. కూలిన కల్వర్టు కింద భాగంలో ప్రమాదకరమైన పెద్ద పెద్ద రాళ్లు ఇనుప సువ్వలు ఉన్నాయి. ప్రమాదవశాత్తు వాహనాలు కల్వర్టు లో పడిపోతే అంతే సంగతి . ఇప్పటికైన పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించి సత్వరమే కల్వర్టు నిర్మాణం చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక గిరిజన కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణం చేయాలంటే వాహన దారులు భయపడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఈ కల్వర్టుకు మరమ్మత్తులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విద్యా ముఖచిత్రాన్నే మార్చివేసిన గొప్ప విద్య తాత్వికుడు సరస్వతీ పుత్రుడు డాక్టర్ బి.యస్.రావు : జోనల్ అకడమిక్ కో ఆర్డినేటర్ శ్రీ కృష్ణారావు



మధిర రూరల్ జూలై 23 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు అమరవీరుల స్తూపం వద్ద శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బి.యస్.రావు కి ఘన నివాళి అర్పించిన శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంముఖ్యఅతిథిగా హాజరైన మధిర,ఖమ్మం జోనల్ అకడమిక్ కో ఆర్డినేటర్ శ్రీ కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల తో ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తను ఒక డాక్టర్ కానీ.. తెలుగు గడ్డ పై సరికొత్త చరిత్ర సృష్టించి ఆంధ్రప్రదేశ్ విద్యా ముఖచిత్రాన్నే మార్చివేసిన గొప్ప విద్య తత్వికుడు సరస్వతీ పుత్రుడు శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బి.యస్.రావు గారు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ విద్యాసంస్థలు శ్రీ చైతన్య విద్యాసంస్థలు 1986లో విజయవాడలో 56 మంది బాలికలతో జూనియర్ కళాశాల స్థాపనతో ప్రారంభించబడింది. ఈ సంస్థ స్థాపకులు, మార్గనిర్దేశకులు అయిన డాక్టర్ బి.యస్.రావు , డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి వృత్తిరీత్యా వైద్యులు . విద్యా వ్యవస్థను నెలకొల్పిన అనతి కాలంలోనే ఇంటర్మీడియట్ విద్యకు ఒక సరికొత్త ఒరవడి సృష్టించారు. వీరుచేపట్టిన ప్రణాళికా బద్ధమైన విధానం ఆంధ్రప్రదేశ్ విద్యా ముఖచిత్రాన్నే మార్చివేసింది.బోధనలోనూ, సిబ్బంది నిర్వహణలోనూ మరింత మెరుగైన విధానాన్ని ప్రవేశ పెట్టడంతో రాష్ట్రంలోని ప్రీ యూనివర్సిటీ స్థాయి విద్యలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది.శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఆంధ్రప్రదేశ సరిహద్దులు దాటి విస్తరించటం అనేది 2004 నుంచి ఆరంభమైంది. ఢిల్లీ, హిమాచల్ప్రదేశ్, కర్నాటకలలో దీని బ్రాంచ్లు ఏర్పడ్డాయి. 2006 నుంచి ఐఐటి-జెఇఇ, ఎఐఇఇఇ, పిఎంటి కోచింగ్ సెంటర్లు హిమాచల్ప్రదేశ్, చండీగఢ్, జార?ండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఏర్పాటుచేశారు. డాక్టర్ బి.ఎస్ రావు ఆశయ సాధన కట్టుబడి విశేష కృషి ఇస్తామని ప్రిన్సిపాల్ ఎ.భారతి, డీన్ శ్రీ.శ్రీ.నరేష్, సి-ఇంఛార్జి శ్రీ.కె.తిరుపతిరావు, మరియు టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్.ప్రతిజ్ఞ చేశారుఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల మధిర.ఖమ్మంజోనల్ అకడమిక్ కో ఆర్డినేటర్ శ్రీ.కృష్ణారావు, కొత్తగూడెం జోనల్ అకడమిక్ కో ఆర్డినేటర్ శ్రీ.వెంకట్, ప్రిన్సిపాల్ ఎ.భారతి, డీన్ శ్రీ.శ్రీ.నరేష్, సి-ఇంఛార్జి శ్రీ.కె.తిరుపతిరావు, మరియు టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

## సీపీఎం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం





ఇబ్రహింపట్నం జూలై తేది 23 ప్రజాపాలన ప్రతినిధి: మణిపూర్ లో ఆదివాసీ గిరిజన మహిళను నగ్నంగా ఊరేగించి లైంగికంగా వేధించి, హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఇబ్రహీం పట్నం పొల్క%శీ%పల్లి లో సీపీఎం, డి వై ఎఫ్ ఐ అర్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నేతలు మాట్లాడుతూ సర్వ సమాజం తలదించుకునే విదంగా మణిపూర్ రాష్ట్రంలో సంఘటన ఉంది. బిజెపి అధికారంలో వున్న రాష్ట్రంలో ఇంత దారుణంగా చేయటం, అక్కడ వున్న ముఖ్యమంత్రి ఎలాంటి చర్యలూ తీసుకోక పోవటం దురదృష్టకరం.కేంద్రం లో వున్న మోడి నోరు మేదప క పోవడం సర్వ సభ్య ఖండించాలని అన్నారు.మణిపూర్ లో జరిగి నెలలు గడిచినా అక్కడ ప్రభుత్వము దుండగులకు రక్షణ కల్పిస్తుంది, బయటకు రాకుండా ప్రభుత్వమే కాపాడింది.అక్కడ జరిగిన దారుణ సంఘటన కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా వహించి రాజీనామా చేయాలని, ఇంత దారుణానికి ఒడిగట్టిన దుండగులను ఊరి తియలని, భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలకు తీసుకోవాలి డిమండ్ చేశారు కార్యక్రమంలో చెరుకూరి నరసింహ, పంది జగన్, గూడెం అశోక్, ఆమనగంటి నరసింహ, కంబాలపల్లి వెంకటేష్, ఎండి ఉస్మాన్, , గూడెం నరసింహ, పంది ధనేశ్వర్, పంది యాదయ్య, కంబాలపల్లి వెంకటేష్, ఏదుల్ల పాండు, వర్కాల శివ, ఆమనిగంటి బాలరాజ్, కంబాలపల్లి బాలరాజ్, దోర్నాల శివకుమార్, కట్టెల నరసింహ, పూల యాదయ్య, గూడెం దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి





ఇబ్రహింపట్నం జూలై తేది 23 ప్రజాపాలన ప్రతినిధి :ఆదివారం రోజున ఇబ్ర హీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల లో తొట్టెల ఊరేగింపు కార్యక్రమం మరియు పోచమ్మ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్ర హీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి , ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ దేవ తల ఆశీస్సులతో ప్రజలం దరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు వివిధ పార్టీల నాయకులు పల్లె గోపాల్ గౌడ్, కోరే జంగయ్య, దర్శన్ గౌడ్, రఘువీర్ గౌడ్, పాండురంగారెడ్డి, గోపాల్ గౌడ్, రజనీకాంత్ గౌడ్, సాయిబాబా గౌడ్, కోర జంగయ్య, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,సింగర్ శివ మరియు గ్రామ ప్రజలు, యువకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బలవంతాన ఫోటోలు దింపుకొని పై అధికారులకు పనులు చేసినట్లు పంపుకోడం సిగ్గుచేటు



ఇబ్రహింపట్నం జూలై తేది 23ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మంచాల మండల కేంద్రంలో 18 వ రోజు కొనసాగింది. సమ్మె పట్ల ప్రభుత్వ మొండి వైఖరికి నిశనగ మెడకు ఉరితాల్లు వేసుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా చైర్మన్ గ్యర పాండు,సి ఐ టీ యు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో కార్మికులు పనులు చేయకపోయినా బలవంతాన ఫోటోలు దింపుకొని పై అధికారులకు పనులు చేసినట్లు పంపుకోడం సిగ్గుసేటనీ విమర్శించారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉన్న కార్మికులు సమ్మెలో ఉంటే కొన్ని గ్రామాల్లో కార్మికుల చేత పనులు చేసిన పాత పోటోలు పై అధికారులకు పంపించుకుంటున్నారు. సమ్మెలో ఉన్న కార్మికుల చేత పనులు చేయకపోయినా పనులు చేసినట్లు పోటోలు తీసుకొని పంపుకోవడం ఏమిటని ప్రశ్నించారు. చెత్త పేర్లు వెరుకునే వారి దగ్గరకు వెళ్లి పోటోలు దిగి జీ పి కార్మికులుగా చుపించుకోవడం సిగ్గుచేటని అన్నారు .కొంత మంది పంచాయతీ కార్యదర్శులు ప్రమోసన్ల కోసం కార్మికులను బలవంతం చేయడం ఏమిటని ప్రశ్నించారు.అధికారులు ఇలాంటి సిగ్గుమాలిన పనులను మానుకోవాలని సూచించారు. పై అధికారుల మెప్పుకోసం పోటోలు పంపించినంత మాత్రాన కార్మికులు చేస్తున్న సమ్మె ను ఆపలేరని అన్నారు.అధికారులు ప్రజాప్రతినిధులు ఎన్ని రకాలుగా విచ్ఛిన్నం చేయాలనుకున్న సమ్మెను కొనసాగించి తీరుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఖాజా పాషా భాస్కర్, నాయకులు శంకరయ్య, రవి, సురేష్, యాదయ్య, అర్జున్, నర్సింహా, వెంకటయ్య,అంజయ్య, పాండు, బీరప్ప, రోషమ్మ,చంద్రమ్మ,గంగమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

